



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

సోమవారం 26 - మే - 2025 : పేజీలు 8


## స్నేహితులు ముద్దుగా పెట్టిన పేరే

# భూమిక

- మావోయిస్టు జీవితంలో ఒక్కడు సినిమా
- కగార్ ఎన్కౌంటర్లో మృతి చెందిన విజయలక్ష్మి



మృతి చెందిన మావోయయిస్టు విజయలక్ష్మి అలియాస్ భూమిక (ఫైల్ ఫొటో)



మావోయిస్టుల మృతదేహాల కోసం చత్తీస్‌గఢ్ నారాయణ పూర్ జిల్లా ఆసుపత్రి ముందు ఎదురుచూస్తున్న బంధువులు

షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (మే 25): ఇటీవల జరిగిన ఆపరేషన్ కగార్‌లో మావోయిస్టు సభ్యురాలు వన్నాడ విజయలక్ష్మి అలియాస్ భూమిక ఎన్‌కౌంటర్‌లో మృతి చెందిన విషయం విదితమే.రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గం కేశంపేట మండలం వేములనర్వ గ్రామానికి చెందిన విజయలక్ష్మి

మిగతా 2లో




## ఇంట్లో వినియోగించే గ్యాస్ బండలు

# పక్కదారి

- హొటాల్లో టిఫిన్ సెంటర్లలో డొమెస్టిక్ సిలిండర్ల వినియోగం
- ఇష్టానుసా రంగా వాడుతున్న వ్యాపారులు
- వ్యాపారానికి వానిజ్య సిలిండర్లే ఉపయోగించాలని నిబంధనలు
- పర్యవేక్షణ లేని సివిల్ సప్లై అధికారులు

మహేశ్వరం, మేజర్‌న్యూస్(మే 25): ప్రభుత్వ ఆశయం పక్కదారి పడుతోంది. ఉజ్వల యోజన, గృహజ్యోతి పథకం కింద సబ్సిడీతో అందజేసే గ్యాస్ బండలను హోటళ్లు, టిఫిన్ సెంటర్లు,

మిగతా 2లో



# ఉద్యమకారులను విస్మరిస్తే పార్టీల పతనమే తరువాయి...

- బోడుప్పల్లో 327వ వారం అంబేద్కర్ విగ్రహానికి జ్ఞానమాల సమర్పణ
- తెలంగాణ అభివృద్ధి,ప్రజల ఆకాంక్షల కోసమే ప్రభుత్వాలు పనిచేయాలి
- అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు,నత్తి మైసయ్య

మేడిపల్లి మేజర్ న్యూస్ మే 25 ఉద్యమకారులను విస్మరిస్తే పార్టీల పతనమే మొదలవుతుందని అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు,

మిగతా 3లో

## ప్రశాంతంగా

# ముగిసిన గ్రామా పాలన అధికారి పరీక్ష



పరీక్షా కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ ( మే 25 ):** గ్రామా పాలన అధికారి పరీక్ష ప్రశాంతంగా ముగిసిందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. ఆదివారం వికారాబాద్ పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో గ్రామ పాలన అధికారి పరీక్ష ను నిర్వహించడం జరిగింది.

మిగతా 3లో


## బిజేఎంసీలో ఏరులై పారుతున్న

# డ్రైనేజీ నీరు

- మురుగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతున్న స్థానికులు

గండిపేట్ మేజర్ న్యూస్( మే 25) పేరు గొప్ప ఊరు దిబ్బల బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిస్థితి నెలకొన్నదని పలు కాలనీవా సులు ఎదవ చేశారు .డ్రైనేజీ నీరు రోడ్లపై ఏరులై పారుతున్న

మిగతా 2లో



# స్నేహితులు ముద్దుగా పెట్టిన పేరే భూమిక

*మొదటిపేజీ తరువాయి...* చిన్ననాటి నుండి చదువులో, సామాజిక కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనేదని తెలుస్తుంది. కేశంపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో హైస్కూల్ పూర్తి చేసిన విజయలక్ష్మి అలియాస్ భూమిక అక్కడే వికాస్ జూనియర్ కళాశాలలో ఇంటర్ విద్యను పూర్తి చేసింది. ఇంటర్మీడియట్ చదువుతున్న క్రమంలో 2003 వ సంవత్సరంలో విడుదలైన ఒక్కడు సినిమా విజయలక్ష్మి జీవితంలో భూమికగా పేరు మార్చుకునే విదంగా ప్రభావితం చేసినట్లు తెలుస్తుంది. ఇంటర్ కళాశాలలో స్నేహితులు, సన్నిహితులు విజయలక్ష్మి పోలికలు ఒక్కడు కథానాయిక భూమికను పోలిఉన్నాయంటూ ముద్దుగా భూమిక అనే పేరుతోనే పిలిచేవారని సమాచారం. ఆ తరహాలో మావోయిస్టుగా మారిన విజయలక్ష్మి చిన్ననాటి మిత్రులు ముద్దుగా పిలుచుకునే భూమిక పేరుతోనే కార్యకలాపాలు కొనసాగించినట్లు తెలుస్తుంది. విజయలక్ష్మి చదువుతో పాటుగా చక్కగా పాటలు పాడేదని, వ్యాస రచన పోటీలలో ముందుండేదని, ఇతరులకు సహాయం చేసే వ్యక్తిత్వం చిన్ననాటి నుండి ఆమెకు ఉండేదని తెలుస్తుంది. ఇంటర్ విద్య పూర్తి చేసిన అనంతరం మహబూబ్‌నగర్‌లోని ఎన్టీఆరన్ మహిళా కళాశాలలో డి గ్రీ పూర్తి చేసిన విజయలక్ష్మి అక్కడే శారద కళాశాలలో పిజి చేసింది. అనంతరం ఉస్మానియా యూనివర్సిటీలో పిజీ చేసిన ఆమె అంబేద్కర్ విశ్వవిద్యాలయంలో ఎల్ఎల్‌బి చేసింది. ఈ క్రమంలోనే తన స్నేహితులతో కలసి తెలంగాణ ఉద్యమంలో ఉదృతంగా పాల్గొంది. ఉద్యమ సమయంలో విజయలక్ష్మిపై పలు కేసులు నమోదవడంతో పోలీసుల కళ్లలో పడకుండా హైదరాబాద్‌లో గది అద్దెకు తీసుకుని ఉన్నట్లు తెలుస్తుంది. ఎల్ఎల్‌బి చదువుతున్న సమయంలోనే మావోయిస్టు బావాజాలాలకు ఆకర్షితురాలై కుటుంబ బందాలను తెంచుకుని విజయలక్ష్మి ఉద్యమబాట పట్టింది. చత్తీస్‌గడ్‌లోని నారాయణపూర్ జిల్లా సరిహద్దు అబూజ్‌మడ్ అడవుల్లో జరిగిన ఎన్‌కౌటర్‌లో మృతిచెందిన విజయలక్ష్మిపై గతంలో ఎన్ ఐఏ పలు కేసులు నమోదు చేసినట్లు సమాచారం. ప్రస్తుతం ఎన్‌కైంటర్‌లో మృతి చెందిన మావోయిస్టుల మృతదేహాలు చత్తీస్‌గడ్‌లోని నారాయణపూర్ జిల్లా ఆసుపత్రిలో ఉన్నాయి. మృతిచెందిన మావోయిస్టుల మృతదేహాలను వారి వారి కుటుంబ సభ్యులకు అందించేందుకు అక్కడి పోలీసులు ససేమిరా అనడంతో జిల్లా ఆసుపత్రి ముందే కుటుంబ సభ్యులు వేచి చూస్తున్నట్లు సమాచారం.

# ఇంట్లో వినియోగించే గ్యాస్ బండలు పక్కదారి

*మొదటిపేజీ తరువాయి...*
చిరువ్యాపారులు రోడ్లపైనే వినియో గిస్తున్నారు. గృహజ్యోతి లబ్దిదారులు డబ్బులకు ఆశపడి ఎక్కువకు విక్రయిం చుకుంటున్నారనే ఆరోపణలు కూడా ఉన్నాయి. దీంతో వ్యాపారులు ఉజ్వల, గృహజ్యోతిలో వచ్చే ఇంటి గ్యాస్ సిలిండర్లనే విచ్చల విడిగా వాడుతున్నారు. వ్యాపారానికి మిగతా వాణిజ్య సిలిండర్లనే వాడాలన్న నిబంధనలను తుంగలో తొక్కుతున్నారు. సివిల్ సప్లై అధికారుల తనిఖీలు కరువవ్వడంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మహేశ్వరం మండలంతో పాటు,తుక్కుగూడ మున్సిపాలిటీలో ఏర్పాటు చేసిన వందలాది హోటళ్లు, టిఫిన్ సెంటర్లు, ఇతర వ్యాపార కేంద్రాల్లో ఇండ్లల్లో వినియోగించే గ్యాస్ బండలనే వాడుతున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఆయా సిలిండర్లు పేలి ప్రాణ, ఆస్తి నష్టం జరుగకముందే ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వం గృహజ్యోతి పథకం కింద తక్కువ ధరకే ఇంటి వినియోగానికి అందజేస్తున్న గ్యాస్ సిలిండర్లను సక్రమంగా వినియోగించేలా చూడాలని కోరుతున్నారు.

★ **హోటళ్లు, టిఫిన్ సెంటర్లలో.....** వ్యాపార కేంద్రాలు కమర్షియల్ సిలిండర్లనే ఉపయోగించాలనే నింబంధనలు ఉన్నాయి. వీటి బరువు సుమారు 19 కిలోలు ఉంటుండగా, ఇండ్లలో వాడే సిలిండర్ల బరువు 14.2 కిలోలు ఉంటుంది. కమర్షియల్ సిలిండర్లు బ్లూ కలర్ లో ఉండగా, డొమెస్టిక్ సిలిండర్లు రెడ్ కలర్ లో ఉంటాయి. ఇలా విభజించిన సిలిండర్లు వాటి వాటి రంగాలను వినియోగించాల్సి ఉంటుంది. కానీ, నిబంధనలు తుంగలోతొక్కి అక్రమంగా వినియోగిస్తే సిలిండర్లు పేలే ప్రమాదాలు లేకపోలేదు. ఫలితంగా ప్రాణ, ఆస్తి నష్టం సంబవించే ముప్పు కూడా ఉన్నది. ఒక సిలిండర్ వాడే స్థానంలో మరొకటి ఉపయోగిస్తే అత్యంత ప్రమాదకరమని నిపుణులు చెబుతున్నా కొందరు మాత్రం అవేమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

★ **ఉజ్వల, గృహజ్యోతి సిలిండర్లు విక్రయం..!**
కేంద్ర ప్రభుత్వం ఉజ్వలయోజన , తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గృహజ్యోతి పథకం ద్వారా లబ్దిదారులకు డొమెస్టిక్ సిలిండర్లను సబ్సిడీపై అందజేస్తుంది. కానీ, ఈ పథకం పక్కదారి పడుతోందనే ఆరోపణలు ఉన్నాయి. ముఖ్యంగా డబ్బులకు ఆశపడి హె?టళ్లు, టిఫిన్, ఇరత వ్యాపార కేంద్రాల వారికి విక్రయిస్తున్నారు. ప్రస్తుతం డొమెస్టిక్ సిలిండర్ ధర సుమారు రూ.875 ఉండగా, ప్రభుత్వం గృహజ్యోతి పథకం కింద రూ.500 సబ్సిడీ అందజేస్తుంన్నది. అదే కమర్షియల్ సిలిండర్ అయితే సుమారు రూ.2,000 వరకు ఉండడంతో వ్యాపారులు డొమెస్టిక్ సిలిండర్లను గృహజ్యోతి పథకం లబ్దిదారుల వద్ద తక్కువ ధరకు కొనుగోలు చేసి వ్యాపారానికి వినియోగిస్తున్నారు. లబ్దిదారులు సైతం డబ్బులకు ఆశపడి వ్యాపారులకు విక్రయిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ప్రభుత్వం ఏడాదికి ఆరు సిలిండర్లు అందజేస్తుండడంతో సబ్సిడీ కింద వచ్చే డబ్బులతోపాటు వ్యాపారుల నుంచి కూడా డబ్బులు రావడంతో కొంతమంది లబ్దిదారులు గృహజ్యోతి పథకాన్ని దుర్వినియోగం చేస్తున్నారనే చెప్పాలి.

★ **పట్టించుకోని అధికారులు..** సిటీ శివారు ప్రాంతమైన నియోజకవర్గ పరిధిలోని మహేశ్వరం, తుక్కుగూడ పరిధిలో ఏర్పాటు చేసిన వందలాది హోటళ్లు, టిఫిన్, ఫాస్ట్ ఫుడ్, బిర్యానీ సెంటర్లు వెలిశాయి. వీటిలో ఎక్కువ శాతం డొమెస్టిక్ సిలిండర్లను అక్రమంగా వినియోగిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఈ వ్యవహారం అంతా బహిరంగంగానే జరుగుతున్న సివిల్ సప్లై అధికారులు మాత్రం తమకేమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. కనీసం తనిఖీలు కూడా చేయడం లేదని మామూళ్ల మత్తులో ఉండడంతోనే ఎలాంటి చర్యలు చేపట్టడంలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఉజ్వల యోజన, గృహజ్యోతి పథకం పక్కదారి పట్టకుండా చూడాలని, అక్రమ వినియోగాన్ని అరికట్టాలని డిమాండ్ చేస్తున్నారు.

# బిజేఎంసీలో ఏరులై పారుతున్న డ్రైనేజీ నీరు

*మొదటిపేజీ తరువాయి...*
పట్టించుకునే నాథుడే లేరని మండిపడ్డారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.గత కొన్ని రోజులుగా కార్పొరేషన్ పరిధిలోని ఎస్ఎంఆర్ అపార్ట్మెంట్స్ ప్రాంగణంలో డ్రైనేజ్ నీరు పొంగిపొర్లుతు ఏరులై పారుతున్న కార్పొరేషన్ అధికారులు పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. ఈ రోడ్డు మార్గం నుండి ప్రతినిత్యం వందలాది వాహనాలు పలు కాలనీలకు వెళ్లే ప్రధాన రోడ్డు మార్గం కావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. గతంలో కూడా ఇలాంటి సమస్య తలెత్తినప్పుడు తూతూమంత్రంగా పనులను చేపట్టి చేతులు దులుపుకున్నారని గుర్తు చేశారు. గతంలో చేసిన తప్పిదాల వలన నేడు సమస్య మరింత జఠలమైందని అన్నారు.ఈ ప్రాంతంలో డ్రైనేజీ వ్యవస్థ ప్రణాళికబద్ధంగా చేపట్టకపోవడం వలనఎగువ ప్రాంతంలో ఉండే పలు ప్రాంతాల నుండి మురుగునీరు వరదల తమ నివాసాల్లోకి వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్య ఇంత తీవ్ర స్థాయిలో ఉన్నప్పటికీ అధికారులు తెలిసిన పట్టించుకోవడంలేదని మండిపడ్డారు. ముఖ్యంగా ఎనిమిదో వార్డులోని లొనెట్ట విల్లాస్ వాళ్లు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. ఇప్పటికైనా కార్పొరేషన్ అధికారులు స్పందించి ఎస్ ఎం ఆర్ ప్రాంతంలోనీ డ్రైనేజ్ సమస్యను శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో లోనెట్ట విల్లాస్ అధ్యక్షులు వెంకటరెడ్డి, ఉపాధ్యక్షులు సుబ్రహ్మణ్యం, ప్రధాన కార్యదర్శి వాసుదేవ రెడ్డి, కోశాధికారి కబీర్ ,అమన్ చౌదరి, ప్రవీణ్ కుమార్, జ్ఞాన్ శంకర్, హరిప్రసాద్ ,నర్సింగరాజు, మాధవి ,సిరి ఎంక్లేవ్ వాసులు వంశీకృష్ణారెడ్డి ,గోపి, రత్నాకర్ రెడ్డి ,పవన్ ,రవి ,శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.



# అనుమతులు లేని పాఠశాలపై చర్యలు తీసుకోండ

★ **అంబేద్కర్ స్టూడెంట్స్ యూనియన్ ఫౌండర్ చైర్మన్ సొంపంగి అఖిల్**

బాలాపూర్ మేజర్ న్యూస్(మే 25): మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నాదర్గుల్ లో మాస్టర్ మైండ్స్ పాఠశాల బిల్డింగుకు ఎలాంటి అనుమతి లేదని అంబేద్కర్ స్టూడెంట్స్ యూనియన్ ఫౌండర్ చైర్మన్ సోంపంగి అఖిల్ బడంగ్ పేట్ మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు. మాతృశ్రీ ఇంజనీరింగ్ కళాశాల ఎదురుగా గల ప్లస్ కాలనీలోని మాస్టర్ మైండ్స్ బిల్డింగుకు ఎలాంటి అనుమతి లేదని నిబంధనలకు విరుద్ధంగా అక్రమ కట్టడాలు నిర్మించి ప్రజా ఆదాయానికి గండి కొడుతున్నారని వెంటనే ఇట్టి అక్రమ నిర్మాణాన్ని నిలిపివేయాలని విజ్ఞప్తి చేశారు.

# విద్యుత్ స్తంభాలపై ఇల్లీగల్ మెటీరియల్ తొలగించాలి....జెనిగ అజయ్ యాదవ్






బాలాపూర్ మేజర్ న్యూస్(మే 25): మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అల్మాస్గూడ రెండవ డివిజన్లో విద్యుత్ పోల్ పై అనేక స్కూల్ కిట్స్, హోర్డింగులు, ఫ్లెక్సీలను తొలగించాలని జెనిగ అజయ్ యాదవ్ బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కు ఫిర్యాదుతో పాటు వినతి పత్రం అందజేశారు. విద్యుత్ స్తంభాలపై, అనుమతి లేకుండా రాతలు రాయడం, ప్రకటనలు రాయడం, ఫ్లెక్సీలు కట్టడం, వలన విద్యుత్ వినియోగదారులకు తీవ్ర అవాంతరాలు ఏర్పడుతున్నాయని ఇల్లీగల్ మెటీరియల్ తొలగించాలని వినతి పత్రంలో అజయ్ యాదవ్ కోరారు.

# లారీ ఢీకొని యువకుడు మృతి




కందుకూరు, మేజర్‌న్యూస్ (మే 25): లారీ ఢీకొని యువకుడు మృతి చెందిన సంఘటన కందుకూరు పోలీస్టేషన్ కేసు నమోదు అయ్యింది. కందుకూరు సీఐ కె.సీతారం తెలిపిన వివరాల ప్రకారం కందుకూరు మండలం బేగంపేట్ గ్రామ పంచాయతీ గాజులబుర్జు తండాకు చెందిన రమావత్ దేవ్‌సింగ్ (24) స్కూటీపై కూరగాయలు తీసుకరావాడానికి శనివారం సాయత్రం అందాజ 4 గంటలకు వెళ్తున్న సమయంలో రాచులూరు గ్రామ సమీపంలో అంజనేయ స్వామి దేవాలయం వద్ద లారీ అతివేగంతో వచ్చి బైక్‌ను ఢీకొట్టడంతో దేవ్‌సింగ్ తీవ్రంగా గాయపడ్డారు. తలకు తీవ్ర గాయం కావడంతో 108 వాహనంలో మహేశ్వరం ఆసుపత్రికి తీసుకెళ్తుండగా మార్గ మధ్యలో చనిపోయాడన్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్న పోలీసులు తెలిపారు.

## నరేంద్ర మోడీ మన్ కీ బాత్ వీక్షించిన బిజెపి శ్రేణులు



బాలాపూర్ మేజర్ న్యూస్(మే 25): ఆదివారం ఉదయం 11 గంటల 30 నిమిషాల వరకు 122 ఎపిసోడ్ భారత ప్రధాని నరేంద్ర మోడీ మన్ కీ బాత్ కార్యక్రమాన్ని బిజెపి శ్రేణులతో కలిసి మీర్ పేట్ కార్పొరేషన్ ఆవుల సత్తయ్య నివాసంలో వీక్షించారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర సీనియర్ నేత మాజీ సింగిల్ విండో చైర్మన్ కొలన్ శంకర్ రెడ్డి మాట్లాడుతూ... దేశం కోసం దేశ ప్రజల కోసం దేశం యావత్ ఐక్యం కావాలని పిలుపునిచ్చారు. మోడీ పిలుపు అందరం ప్రజలు ముందుకు తీసుకొని పోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కే. సోమేశ్వర్ ముఖేష్ ముదిరాజ్, సత్తయ్య, సుధాకర్, మల్లికార్జున్, గోపి, ప్రసాద్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# మైనారిటీ కమిటీ ఎన్నిక



మంచాల, మేజర్ న్యూస్ (మే 25) : మండల పరిధిలోని ఆరుట్ల గ్రామంలో ఆదివారం ముస్లిం మైనారిటీ కమిటీని ఎన్నుకున్నారు. అద్యక్షులుగా మండల మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండీ యూసఫ్ అలీ, గౌరవ అద్యక్షులుగా మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ ఎండీ జానీపాష, మండల మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండీ సలాం, ఉపాద్యక్షులుగా ఎండీ ఇస్మాయిల్, ఎండీ ఫయాజ్, ఎండీ అసిఫ్ ఖాన్, కార్యదర్శిగా బాబుమియా,సలహాదారునిగా షైక్ జిలాని, ఎండీ అక్బర్, కోశాధికారిగా జహంగీర్, సోషల్ మీడియా భాద్యులుగా ఎండీ ఖాజా భాయ్, హాఫీజ్‌లతో పాటు మరో 20 మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు.

సూర్య
www.suryaa.com



# ఉద్యమకారులను విస్మరిస్తే పార్టీల పతనమే తరువాయి...

మొదటిపేజీ తరువాయి...

నత్తి మైసయ్య అన్నారు. ఈ మేరకు ఆదివారం నత్తి మైసయ్య ఆధ్వర్యంలో బోడుప్పల్ లోని ప్రధాన కూడలి వద్ద గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి 327వ ఆదివారం జ్ఞానమాల కార్యక్రమం ఘనంగా జరిగింది.అనంతరం నత్తి మైసయ్య మాట్లాడుతూ నిధులు, నియామకాల కోసం సుదీర్ఘంగా సాగిన తెలంగాణ ఉద్యమంలో వేలాదిమంది ఉద్యమకారులు తమ జీవితాలను పణంగా పెట్టి తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించారన్నారు. కానీ కొన్ని రాజకీయ పార్టీలు ఉద్యమకారుల త్యాగాల పునాదులపై నిర్మితమైన రాష్ట్రం సాధించాక తెలంగాణ ఆకాంక్షలు,ఆశయాలను పక్కనపెట్టి, ఉద్యమకారులను విస్మరించిన పార్టీ నేడు అంతర్గత కుమ్ములాటలతో,అవినీతి అక్రమాలలో కూరుకుపోయిందని,ఇది నేటి చరిత్ర చెబుతున్న నిజం.ఇకనైనా రాజకీయ పార్టీలు తెలంగాణ ఆకాంక్షల కోసం కృషి చేయాలని, తెలంగాణ అమరవీరుల త్యాగాలను గుర్తించాలని నత్తి మైసయ్య అన్నారు.

ఈ కార్యక్రమంలో భూ పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు బుగ్గ మైసయ్య,రాపోలు శ్రీరాములు, గరుగుల యాకయ్య,చిల్ల అంజయ్య బండారి సాయి,బొల్లం శేషు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి కార్యకర్తకు అండగా ఉంటాం

- నర్సపూర్ గ్రామంలో అనారోగ్యంతో ఉన్న కిరణ్ కుటుంబాన్ని పరమార్శించిన ప్రభుత్వ చీఫ్ విఫ్ పట్నం మహేందర్‌రెడ్డి
- అవసరం అయితే మెరుగైన వైద్యం కోసం ఎర్పాటు చేస్తా


పెద్దేముల్ మండల నర్సపూర్ గ్రామంలో ఉప్పరి ఎల్లప్ప కుటుంబాన్ని పరమార్శించిన ప్రభుత్వ చీఫ్ విఫ్ పట్నం మహేందర్‌రెడ్డి

**పెద్దేముల్ , మేజర్‌న్యూస్( మే 25):**
పెద్దేముల్ మండల నర్సపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఉప్పరి ఎల్లప్ప కుమారుడు కిరణ్ అనారోగ్యానికి గురై ఆఫరేషన్ చేయించుకున్న విషయం తెలియడంతో అదివారం ప్రభుత్వ చీఫ్ విఫ్ పట్నం మహేందర్‌రెడ్డి నర్సపూర్ గ్రామానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరమార్శించారు.కిరణ్ బాగోగులను తండ్రి ఉప్పరి ఎల్లప్పకు అడిగి తెలసుకున్నారు. అవసరం అయితే మెరుగైన వైద్యం కోసం ఏర్పాటు చేస్తానని హమి ఇచ్చారు. ప్రతి కార్యక ర్తకు తన వంతు సహకారం చేయడంతో పాటు అండగా ఉంటానన్నారు. గ్రామంలో పలువరుతో మాట్లాడి బాగోగులు తెలసుకున్నారు. ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డితో పాటు పెద్దేముల్ మండల సర్పంచ్‌ల సంఘం మాజీ అధ్యక్షుడు బలవంతురెడ్డి, మండల పార్టీ మాజీ అధ్యక్షుడు దాసరి నర్సిములు, రఘుతో పాటు తదితరులు పాల్గోన్నారు.

# చీర్యాలలో "మన్ కీ బాత్" కార్యక్రమం

### మండల బీజేపీ అధ్యక్షుడు బాలరాజు యాదవ్‌కు కార్యకర్తల శుభాకాంక్షలు


మన్ కీ బాత్ కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ శ్రేణులు

**కీసర,మేజర్ న్యూస్ (మే,25):**
కీసర మండలంలోని చీర్యాల గ్రామంలో ఆదివారం "మన్ కీ బాత్" కార్యక్రమాన్ని బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగాన్ని గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ధ్వని వ్యవస్థ ద్వారా కార్యకర్తలు సమూహంగా విన్నారు.

ఈ కార్యక్రమంలో కీసర మండల బీజేపీ నూతన అధ్యక్షుడు కోలా బాలరాజు యాదవ్, కరీంగూడా గ్రామ బీజేపీ అధ్యక్షుడు భాను చందర్ గౌడ్, గ్రామ కమిటీ సభ్యులు, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.మోదీ ప్రసంగం అనంతరం, నూతన మండల అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన బాలరాజు యాదవ్‌కు కరీంగూడా బీజేపీ నాయకులు పుష్పగుచ్ఛాలతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన కార్యాచరణపై చర్చ జరిపారు. గ్రామ స్థాయిలో సభ్యుల నమోదు, యువతను పార్టీలో చేర్చే అంశాలపై నాయకులు దృష్టిసారించారు.



# ప్రశాంతంగా ముగిసిన గ్రామా పాలన అధికారి పరీక్ష



మొదటిపేజీ తరువాయి...

ఇట్టి పరీక్షకు 150 మంది అభ్యర్థులకు గాను 143 మంది అభ్యర్థులు గ్రామ పాలన అధికారి పరీక్షకు హాజరు కావడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ముందుగా జిల్లా కలెక్టర్ ప్రశ్నపత్రాలను సంబంధిత అధికారుల సమక్షంలో సీల్ ఓపెన్ చేశారు. కలెక్టర్ తో పాటు జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, డిటిడిఓ కమలాకర్ రెడ్డి, ఆర్ డి ఓ వాసు చంద్ర, తహసిల్దార్ లక్ష్మీనారాయణ, ఈ–సెక్షన్ సూపరింటెండెంట్ నేహామత్ అలీలు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన కేఎస్ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు రాజేశ్వరమ్మ



**దోమ, మేజర్ న్యూస్ (మే 25)**
దోమ మండల పరిధిలోని బొంపల్లి గ్రామంలో మాజీ ఎంపిటీసి రాములు మాతృమూర్తి లక్ష్మమ్మ అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం ఉదయం మరణించారు.ఈ విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్ళి భౌతిక దేహానికి నివాళులు తెలిపి కుటుంబ సభ్యులను పరామర్శించిన కేఎస్ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు రాజేశ్వరమ్మ ఈ కార్యక్రమంలో జీడి లింగయ్య, శివాజీ,కుటుంబ సభ్యులు గ్రామస్తులుతదితరులు పాల్గొన్నారు.

# నేడు మండలంలో ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి పర్యటన..

## కుల్కచర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్



**కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (మే 25)**
నేడు కుల్కచర్ల మండలంలో ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి పర్యటించనున్నట్లు కుల్కచర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్ పేర్కొన్నారు. ఆదివారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ...నేడు మధ్యాహ్నం 3:00 గం.లకు కుల్కచర్ల రైతు వేదికలో ఎమ్మెల్యే చేతుల మీదుగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు సంబంధించి ప్రొసీడింగ్స్ పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి మండల కాంగ్రెస్ శ్రేణులు కార్యకర్తలు, లబ్ధిదారులు, సకాలంలో చేరుకొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# ఇందిరమ్మ రాజ్యంలో అంతా సుభిక్షం

**మండల పార్టీ అధ్యక్షుడు చల్లా శ్రీకాంత్ రెడ్డి**



ఇందిరమ్మ ఇండ్ల భూమిపూజ అనంతరం ప్రోసీడింగ్‌ను అందిస్తున్న దృశ్యం

ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (మే 25): ఇందిరమ్మ రాజ్యంలో రాష్ట్రంలోని ప్రజలంతా ఎలాంటి కష్టాలు లేకుండా సంతోషంగా ఉన్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం పేదల పక్షపాతిగా పనిచేస్తూ వారికి అండగా నిలుస్తుందని ఫరూఖ్‌నగర్ మండల పార్టీ అధ్యక్షుడు చల్లా శ్రీకాంత్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని లింగారెడ్డిగూడ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి కార్యకర్త లతో కలసి ఆయన భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం లబ్దిదారులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడంతో గ్రామాలలో పండగ వాతావరణం నెలకొందన్నారు. ఎంతో కాలంగా సొంతింటి కల నెరవేర్చుకోలేక ఆందోళన చెందుతున్న వారికి కాంగ్రెస్ అండగా నిలిచిందన్నారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కృషి కారణంగా నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకుపోతుందన్నారు. ప్రస్తుతం మొదటి విడతలో లబ్దిదారులకు ఇందిరమ్మ ఇండ్లను కేటాయించడం జరిగిందని, విడతల వారికి రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్క లబ్దిదారునికి ఇందిరమ్మ ఇండ్లు కేటాయించడం జరుగుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి అర్జున్, నాయకులు వట్టెల మాధవి, ఎర్రోళ్ల సునీత, రంగంపల్లి సురేష్‌గౌడ్, హరికృష్ణ యాదవ్, సాయికుమార్, రంగంపల్లి రమేశ్‌గౌడ్, వట్టెల మల్లేష యాదవ్, ఎర్రోళ్ల అశోక్, గోదా రమేశ్ యాదవ్, చీపిరి గణేశ్ యాదవ్, రం గంపల్లి శ్రీధర్ గౌడ్, మంగలి మల్లేష్, శంకరయ్య, రవి చారి, మల్లేష్ గౌడ్, మహదేవ్, గణేశ్ రవితేజ, శ్రీధర్, ప్రతాప రెడ్డి, దాదిమియా, మంగలి రాంచంద్రయ్య, అంజయ్య, యాదయ్య, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సి కమ్యూనిటీహాల్ నిర్మాణం

## కొరకు సబితాఇంద్రారెడ్డికి వినతి



సబితాఇంద్రారెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న పెండ్యాల గ్రామస్తులు

మహేశ్వరం ,మేజర్‌న్యూస్(మే 25): ఎస్సి కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోరకు మండలంలోని పెండ్యాల మాజీ సర్పంచ్ సంధ్యరాజేష్ ఆధ్వర్యంలో ఎస్సి సంఘం అధ్యక్షుడు యాచారం నర్సింహ్మలు ఆదివారం మాజీ మంత్రి,ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డికి వినతి అందజేశారు.ఈ సందర్భంగా సబితాఇంద్రారెడ్డి మాట్లాడుతూ.. ఎస్సి కమ్యూనిటీ హాల్ కు త్వరలో నిధులు మంజురు చేసి నిర్మిస్తామని హామి ఇచ్చారు.ఈ కార్యక్రమంలోయాచారం దశరథ,రవీందర్, నర్సింగ్‌రావు,ముత్యం,తొంట శ్రీకాంత్, యాచారం సుమన్, గణేష్,సత్య అశోక్‌రెడ్డి,నరేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు నగదు బహుమతి

**విజేత జట్టుకు 35వేలు, రన్నరఫ్ జట్టుకు 25వేలు**

**బహుమతి అందించిన వాసుదేవా రెడ్డి, వేణు కుమార్ గౌడ్**




జల్ పల్లి, మేజర్ న్యూస్ (మే 25):
మామిడిపల్లి ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ విజేత జట్టుగా ఆర్ బిఎమ్ వారియర్, రన్నరఫ్ గా రెడ్ బుల్స్ జట్లు విజేతగా నిలిచాయని మామిడిపల్లి గ్రామ ఆలయాల కమిటీ చైర్మన్ ఎడ్ల వాసుదేవారెడ్డి, మామిడిపల్లి మాజీ కౌన్సిలర్ ఈరంకి వేణు కుమార్ గౌడ్ అన్నారు. బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయ ఆవరణలో ఫిబ్రవరి 23వ తేదీ ప్రారంభమైన ఈ టోర్నమెంట్ లో మొత్తం ఏడు జట్లు మూడు నెలల పాటుగా, వారంలో ఒకసారి టోర్నమెంట్ ఆడాయని, అందులో భాగంగా విజేతలుగా నిలిచిన జట్లకు బహుమతులు అందజేశామన్నారు. మామిడిపల్లి ప్రీమియర్ లీగ్ (ఎంపిఎల్) క్రికెట్ టోర్నమెంట్ ఏడో సీజన్ విజేతగా ఆర్ బిఎమ్ వారియర్స్ కు ఎడ్ల వాసుదేవరెడ్డి రూ:35 వేలు, రన్నరఫ్ గా రెడ్ బుల్స్ విజేతలకు మాజీ కౌన్సిలర్ ఈరంకి వేణు కుమార్ గౌడ్ రూ:25 వేలు నగదు బహుమతిని అందజేశారు. ఈ సందర్భంగా టోర్నమెంట్ నిర్వాహణలో మాజీ కార్పొరేటర్ చుక్క శివకుమార్, గ్రామ నాయకులు నిమ్మల నరేందర్ గౌడ్, దశరథ్, లిక్కి శ్రీనివాస్ రెడ్డి, లిక్కి వినయ్ యోగేందర్ రెడ్డిలు తమ సహకారం అందించారని తెలిపారు. అనంతరం వాసుదేవారెడ్డి మాట్లాడుతూ. క్రీడలతో యువకులకు మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు. యువకులు క్రీడలో రాణించడం ద్వారా స్పోర్ట్స్ కోటాలో ప్రభుత్వ ఉద్యోగాలు సాధించేందుకు ఆస్కారం ఉంటాయన్నారు. ముఖ్యంగా గ్రామాలలో ఉన్న యువత కలిసికట్టుగా ఆడడం ఐక్యతగా ఉండేందుకు చిహ్నంగా నిలుస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ నిర్వాహకులు సిహెచ్ దిలీప్ కుమార్, కోట్ల కృష్ణ, పేరా మోని నరేందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాన్ మంత్రి మన్‌బాత్ కార్యక్రమం వీక్షించిన నాయకులు...



మణికొండ మేజర్ న్యూస్ (మే 25)ః భారత ప్రధాన మంత్రి నరేంద్రమోది 122వ మన్‌కి బాత్ కార్యక్రమాన్ని మణికొండ మున్సిపల్‌లోని బిజెపి పార్టీ ఆపిస్‌లో నాయకులు అందు కలిసి వీక్షించారు. ఈ సందర్భంగా నరేంద్రమోది మాట్లాడుతూ ఆధునిక యుద్ధ నైపుణ్యం ద్వారా సిందూర్ ద్వారా సైనికులు విజయాన్ని అందించినందకు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే జూన్21న నేషనల్ యోగ డే ఉన్నందున ప్రతి ఒక్కరు యోగాలో పాల్గొని ఆరోగ్యాన్ని కాపాడుకొవాలని అన్నారు. మన దేశంలో తయారైన ఉత్పత్తులకు ప్రాదాన్యతను ఇస్తూ వాటిని కోనే విధంగా తొడ్పాటు ఉండాలని కొరారు. ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టి. అంజన్‌కుమార్‌గౌడ్, మున్సిపల్ అధ్యక్షులు బి. రవికాంత్‌రెడ్డి, రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ మెంబర్ సి.బీరప్ప, మాజీ ఎంపిటీసి ఎం. రాఘవరెడ్డి, పకనాటి సత్యనారాయణ, ఓబిసి మోర్చా కార్యవర్గ సభ్యులు బి. శివకుమార్, మాజీ వార్డుమెంబర్ డి. రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థులు, పూర్వ ఉపాధ్యాయుల

# అపూర్వ ఆత్మీయ సమ్మేళనం



ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

కందుకూరు, మేజర్‌న్యూస్ (మే 25): మధుర స్మృతులు అలనాటి..జ్ఞాపకాలు విద్యార్థి దశలో చేసిన అల్లరి... గురువులను ఆటపట్టించిన తీరు.. .ఆపూర్వ విద్యార్థులు నెమరు వేసుకుంటూ ఉల్లాసంగా ఉత్సాహంగా రోజంతా గడిపారు. మండలంలోని కందుకూరు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో 1999-2000 సంవత్సరానికి చెందిన 10 వ తరగతి విద్యార్థులు 25 వసంతాలు సిల్వర్ జూబ్లి సందర్భంగా ఆదివారం మండల కేంద్రంలోని శుభం కన్‌వెన్షన్ హాల్లో పూర్వ విద్యార్థులు, పూర్వ ఉపాధ్యాయులు అపూర్వ ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరుపుకున్నారు. ఒకరినొకరు పలకిరించుకుంటూ.. గతంలో వారు చేసిన చిలిపి చేష్టలను అల్లరిపనులను గుర్తుకు తెచ్చుకుంటు మధురానుభూతిని పొందారు. కొంత మంది విద్యార్థులు వారి ఎదుగుదలకు కారణమైనా గురువులను గుర్తు చేసుకున్నారు. "పంచుతూ పోతే తరిగేది ధనం పెరిగేది విద్యఅని అలాంటి విద్యను ఎంత మందికి పంచితే అంత గొప్ప" అని కొందరు గురువులు మాట్లాడారు. కొంత మంది విద్యార్థులు ఒకరికొకరు గుర్తు పట్టలేక అలాగే ఉండి పోయి కొన్ని క్షణాల అనంతరం గుర్తుకు వచ్చిన తర్వాత ఆలింగనం చేసుకుని సంతోషాన్ని పంచుకున్నారు. కుటుంబాల గురించి కష్టసుఖాల గురించి సంతోషాలు చర్చించుకున్నారు. ప్రతి పూర్వ విద్యార్థి సమ్మేళనంలో తమ భావాలను వ్యక్త పరిచారు. అనంతరం వారికి విద్యను బోధించి, తమ ఎదుగుదలకు మార్గ దర్శనం చేసిన గురువులను ఘనంగా సన్మానించారు. 100 వంది విద్యార్థులు పాల్గొని రోజంత సందడి చేశారు. పూర్వ ఉపాధ్యాయులు జగన్మోహన్ చారీ, పెంటయ్య, లక్ష్మారెడ్డి, వెంకటయ్య, సుదర్శన్‌రెడ్డి, అయూబ్,, ఆనంద్, విద్యార్థులు పాల్గొన్నారు.

# చదువుతో పాటు క్రీడలు ఎంతో ముఖ్యం...



**మణికొండ మేజర్ న్యూస్ (మే 25)ః**
చదువుతో పాటు క్రీడలు ఎంతో ముఖ్యం అని శ్రీనివాస్‌రావు అన్నారు. ఆదివారం జయశంకర్ జిల్లా భూపాల పల్లి ములుగు ఘన్‌పూర్‌లో జరుగుతున్న సమ్మర్ కోచింగ్ క్యాంప్‌లో పాల్గొన్న యువ క్రీడాకారులకు మణికొండ బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ సంస్థ ప్రాధాన కార్యదర్శి వి. శ్రీనివాస్‌రావు, కోశాధికారి హరినాథ్‌రెడ్డి, సంఘ సభ్యులు సీతారామరావు ఆద్వర్యంలో అత్తాపూర్ జన్మంటెన్ హస్పిటల్ వారి సహకారంతో హస్పటల్ జనరల్ మేనేజర్ సంతోష్‌కుమార్ సమక్షంలో క్రీడాకారులకు బాల్ బ్యాడ్మింటన్‌కు సంబంధించిన విలువైన టీ. షర్టులు, బ్యాట్, బాల్‌లు అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బాల్ బ్యాట్మింటన్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వి.వి. రమణ, స్థానిక జయశంకర్ భూపాల పల్లి జిల్లా బాల్ బ్యాట్మింటన్ అసోసియేషన్ అధ్యక్షుడు తిరుపతి, ప్రధాన కార్యదర్శి సాంబయ్య, రవి, నవీన్, స్వామి, టి. రవితో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత కంటి వైద్య శిభిరాలు పేదలకు వరం

- శంకర కంటి ఆసుపత్రి సౌజన్యంతో పేదలకు మరింత సేవలు అందిస్తాం
- మూడు నెలల్లో 16 క్యాంపులు ... 540 మందికి కంటి ఆఫరేషన్‌లు
- కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షుడు లోంక నర్సిములు

**పెద్దేముల్, మేజర్‌న్యూస్(మార్చి 25):** హైద్రాబాద్ శంకర కంటి ఆసుపత్రి సౌజన్యంతో ఉచిత కంటి ఆపరేషన్‌లు చేయడం పేదలకు వరంలాంటిదని తాండూరు నియోజక వర్గ కాంగ్రెస్‌పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షుడు లోంక నర్సిములు అన్నారు. అదివారం పెద్దేముల్ మండల కేంద్రంలో యల్‌యన్‌ఆర్ యువజన సంఘం అధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిభిరాన్ని ఆయన ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రతి పేద కుంటుబానికి మెరుగైన వైద్య సేవలు అందించాలన్న ఉద్దేశంతో హైద్రాబాద్ శంకర కంటి ఆసుపత్రి సౌజన్యంతో గ్రామాలల్లో ఉచిత కంటి వైద్య శిభిరాలతో పాటు, ఆపరేషన్‌లు చేయడం జరుగుతుందని తాండూరు కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షుడు లోంక నర్సిములు అన్నారు.యల్‌యన్‌ఆర్ యువజన సంఘం అధ్వర్యలో చేపడుతున్న శిభిరాలు మరువలేని వన్నారు. కనీసం ఓ చిన్న కంటి ఆఫరేషన్ చేయించాలన్న సుమారు రూ.30 నుండి రూ.50వేలు ఖర్చుతో కుడుకున్న పని అని, ఉచిత వైద్య క్యాంపు ద్వార వందలాది పేదలకు ఉచిత కంటి ఆఫరేషన్‌లు చేయించడంతో పేదలు లోంక నర్సిములు సేవలు ఎన్నడు మరువలేదని పలువురు తెలియచేశారు. అదివారం పెద్దేముల్ మండల కేంద్రంలో జరిగిన కంటి వైద్య శిభిరంలో 200 మందికి కంటి పరీక్షలు నిర్వహించి, 50 మందిని ఆఫరేషన్‌కు గుర్తించి వారిని కంటి ఆఫరేషన్ కోసం హైద్రాబాద్‌కు తరలించడం జరిగిందన్నారు. ప్రతి నిరుపేదఅందత్వంతో ఇబ్బందులు పడకుండ ఉండటానికి గ్రామాల్లో యన్‌యన్‌ఆర్ యువసేన అధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. సుమారు మూడు నెలల ఇప్పటి వరకు 540 మందికి ఉచితంగా కంటి ఆఫరేషన్‌లు చేయించడం జరిగిందన్నారు. ప్రైవేట్ ఆసుపత్రిలో కంటి ఆఫరేషన్ చేయించుకోవాలంటే సుమారు రూ.50 నుండి 60 వేల వరకు ఖర్చు అవుతుందని హైద్రాబాద్ శంకర కంటి ఆసుపత్రి సౌజన్యంతో మరియు జిల్లా అందత్వ నివారణ సంస్థ సంయుక్తంగా నిర్వహిస్తున్న కంటి వైద్య శిభిరంలో ఉచితంగా కంటి ఆఫరేషన్ నిర్వహించడం జరుగుతుందన్నారు. తాండూరు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి సహకారంతో నియోజక వర్గంలోని అన్ని గ్రామాలల్లో శిభిరాలు ఏర్పాటు చేయడానికి కృషి చేస్తానన్నారు. ప్రతి పేద కుటుంబానికి ఏలాంటి ఇబ్బందులు రాకుండా చుడాలన్న ఉద్దేశంతో యల్‌యన్‌ఆర్ యువసేన పనిచేస్తుందన్నారు. అందుకు ప్రతి గ్రామంలో యువసేనలో పనిచేయడానికి యువకులు మందుకు వస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దేముల్ మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ ప్రవీన్ కుమార్, మంబాపూర్‌మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు మహేష్, యల్‌యన్‌ఆర్ యువసేన సభ్యులు సంగమేశ్వర్, లోంక రాములు, వెంకట్, విజయ్, వెంకట్, జచిన్‌తో పాటు తదితరులు పాల్గోన్నారు.



పెద్దేముల్ మండల కేంద్రంలో ఉచిత కంటి శిభిరానికి వచ్చిన ప్రజలను పేరు నమోదు చేస్తున్న దృశ్యం



మాట్లాడుతున్న లోంక నర్సిములు

# గ్రామపాలన పరీక్ష కేంద్రాన్ని పరిశీలించిన... అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి

**పరీక్ష ప్రశాంతంగా సాగాలని సూచన**



పరీక్ష కేంద్రంలో అభ్యర్థికి సూచన చేస్తున్న అదనపు కలెక్టర్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మే 25):** గ్రామపాలన అధికారి (వీఏఓ) పరీక్ష నిర్వహణను మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా అదనపు కలెక్టర్ డి. విజయేందర్ రెడ్డి, డిఆర్‌ఓ హరిప్రియలతో కలిసి పరిశీలించారు.ఆదివారం కూకట్పల్లిలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఏర్పాటైన పరీక్ష కేంద్రాన్ని సందర్శించి, ఏర్పాట్లను తనిఖీ చేశారు. పరీక్ష కేంద్ర పరిధిలో 144 సెక్షన్ అమల్లో ఉందని పేర్కొన్న అదనపు కలెక్టర్... ప్రశాంత వాతావరణంలో పరీక్ష జరిగేలా అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా, పరీక్ష నియమానుసారంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని అన్ని కేంద్రాల్లో పరీక్ష నిర్వహణ సజావుగా కొనసాగుతోందని తెలిపారు.

# నేడే వాహనము వేలం

**మోమిన్ పెట్ ఎక్సైజ్ సీఐ సహదేవుడు**



**మోమిన్ పెట్ మేజర్ న్యూస్ మే(26** వికారాబాద్ జిల్లా ప్రో హిబిషన్ ఎక్సైజ్ అధికారుల ఆదేశాల మేరకు మోమిన్ పెట్ ఎక్సైజ్ ప్రో హిబిషన్ కార్యాలయంలో వాహనాము వేలం వేయనన్నట్లు మోమిన్ పెట్ ఎక్సైజ్ సిఐ సహదేవుడు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు వివిధ కేసుల్లో పట్టుబడిన ఆటో వాహనాలు స్క్రాపింగ్ ప్రక్రియలు ఉన్నందున ఉదయం 11 గంటలకు మోమిన్పేట్ ఎక్సైజ్ కార్యాలయంలో ఆటో వాహనాము వేలం ఉన్నట్లు ఆసక్తి గలవారు వేలంలో పాల్గొనవలసిందిగా తెలిపారు.

# తాండూరు అభివృద్ధిని చూడలేకే బురదజల్లే ప్రచారాలు

- కాంగ్రెస్లో మూడు ముక్కలు అనేది లేదు
- కోటపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ అంజయ్య



**కోటపల్లి మేజర్ న్యూస్ (మే 25):** తాండూరు అభివృద్ధిని చూడలేకే కొందరు కాంగ్రెస్లో మూడు ముక్కలు అనే కథనాలను రాయించడం సరి కాదని కోటపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డ కింది అంజయ్య అన్నారు. ఆదివారం కోటిపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి ఇప్పటివరకు పాతవారు కొత్తవారు అనే భేదం లేకుండా స్థానిక ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి వారి వారి ప్రతిభను గుర్తించి పదవులను అందించి అందరికీ న్యాయం చేశారు. నేను కూడా పాత వ్యక్తిని నా ప్రతిభను గుర్తించి నాకు కోటపల్లి మార్కెట్ కమిటీ బాధ్యతలు అప్పగించారని గుర్తు చేశారు. తాండూరులో రమేష్ మహారాజ్, మహేందర్ రెడ్డి, బుయ్యని మనోహర్ రెడ్డిలు అందరూ ఒకే పార్టీలో ఉంటూ సమన్వయంతో అందరికీ న్యాయం చేస్తూ ముందుకు వెళుతున్నారని గుర్తు చేశారు. నేడు మనోహర్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సన్నిహితంగా ఉంటూ అధిక నిధులు తీసుకువచ్చి తాండూరును అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తున్న విషయం అందరికీ తెలిసిందే. తాండూరు అభివృద్ధిని ఓర్వలేకే కొంతమందికి పార్టీపై పనిగట్టుకుని బురదజల్లే కార్యక్రమాలు చేస్తున్నారని అన్నారు. తాండూర్ లో ఉన్న నాయకులందరూ ఒకే పార్టీలో ఉంటూ ఒకే తాటిపై అందరితో సమన్వయంతో ముందుకు పోతున్నారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో కూడా ఎమ్మెల్యే నాయకత్వంలో పనిచేస్తూ.. సర్పంచులు, జడ్పిటిసిలు, ఎంపిటిసి లు అన్ని స్థానాలను గెలుచుకుంటామని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో మూడు ముక్కలు అనే శీర్షిక సరైంది కాదని అలాంటి భేదాలు మా పార్టీలో లేవని ఆయన ఖండించారు.

# నిరుపేద కుటుంబాలకు కాంగ్రెస్ అండగా ఉంటుంది

**కుల్కచర్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్**



**కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (మే 25)** నిరుపేదల కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని కుల్కచర్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు అన్నారు. ఆదివారం కుల్కచర్ల మండల పరిధిలోని ముజాహిద్ పూర్ గ్రామంలోని ఎస్సీ కాలనీకి చెందిన కిన్నెర రాములమ్మ మృతి చెందిన విషయం తెలుసుకున్న వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి సూచన మేరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు బొలుసని భీంరెడ్డి సహకారంతో అంత్యక్రియలకు రూ.5వేలు ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బోళ్ళ భీమయ్య, జిల్లెల చంద్రయ్య, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సోమలింగం, పరిగి సోషల్ మీడియా కన్వీనర్ పి.భాస్కర్, యాదయ్య, మైసయ్య, రాజు, శివ తదితరులు పాల్గొన్నారు.

# గౌటే దంపతుల వివాహ రజతోత్సవం

**లక్ష్మాపూర్‌లో ఘనంగా వేడుకలు - ప్రముఖుల శుభాకాంక్షలు**



**శామీర్‌పేట,మేజర్ న్యూస్ (మే 25):** మూడు చింతలపల్లి మండలం లక్ష్మాపూర్ గ్రామంలో బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు గౌటే గోపాల్ 25వ వివాహ వార్షికోత్సవం వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. కుటుంబసభ్యులు, స్నేహితులు, నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బండి జగన్నాథం ముఖ్యఅతిథిగా హాజరై గౌటే దంపతులను అభినందించారు. మాజీ సర్పంచులు సింగం ఆంజనేయులు, కటికల శ్యామల, మాజీ ఎంపిటిసి పారుపల్లి నాగరాజు, మాజీ ఉపసర్పంచులు గౌటే నరసింహులు, వైద్యనాథ్ తదితరులు పాల్గొన్నారు.

నాయకులు వై. చిత్తయ్యగౌడ్, కీసరి నరసింహులు, కటికల గోపి, డాన్ బాబు, సింగం నర్సింగరావు, అప్పల సతీష్ యాదవ్, రాజారాం శంకర్ గౌడ్ లు కూడా పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. వేడుకకు హాజరైన వారందరికీ విందు భోజనం ఏర్పాటు చేశారు.

## మాన్ కి బాత్ కార్యక్రమంలో పాల్గొన్న మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యులు డీకే అరుణ



**మరికల్ మేజర్ న్యూస్:** మరికల్ మండల కేంద్రంలో ఆదివారం బిజెపి అధికార ప్రతినిధి నర్సన్ గౌడ్ నివాసంలో ఏర్పాటు చేసిన మాన్ కి బాత్ కార్యక్రమాన్ని తిలకరించారు. మన దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేపట్టిన సందర్భంగా మాట్లాడుతూ ప్రతి గ్రామంలో అన్ని కులాల వారికి యువకులకు వృద్ధులకు మహిళలకు అన్ని రంగాల ఆదుకోవడం కోసం అనేక పథకాలు నిర్వహించడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు నాగురావ్ నామోజీ.రతంగ్ పాండు రెడ్డి. జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్. మండల అధ్యక్షుడు వేణుగోపాల్. ఉపాధ్యక్షులు రమేష్.శెట్టి మహేందర్. తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి 2000-2001 పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు



**మరికల్ మేజర్ న్యూస్:** మరికల్ మండల కేంద్రంలో బాలుర ఉన్నత పాఠశాల పదవ తరగతి2000-2001 వ సంవత్సర పూర్వ విద్యార్థులు సూర్య చంద్ర ఫంక్షన్ హాల్ లో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ నిరుపేద ప్రజల ఆర్థిక సోమత లేక ఆస్పత్రిలో బాధితులకు రక్తం కావలసి వస్తే కొనలేక చాలామంది నిరుపేద ప్రజలు మృతి చెందుతున్నారని అటువంటి వారి కోసం మా పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో ఈ మంచి కార్యక్రమాన్ని చేపట్టమని తెలిపారు. ప్రతి ఒక్క రక్త దానం చేసి ప్రజల నిరుపేద ప్రాణాలు కాపాడిన వాళ్ళవుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విజయ్ కుమార్.టెన్షన్ రఘు. రాఘవేందర్. భాస్కర్ రెడ్డి. కరీం. అంజి. ఆర్మీ తిరుపతయ్య తదితరుల విద్యార్థులు పాల్గొన్నారు.

## ముగిసిన ఐదు రోజుల శిక్షణా కార్యక్రమం.



**రాజాపూర్ మేజర్ న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి. అధునాతన బోధనా పద్ధతులలో విద్యార్థులకు బోధించడానికి ప్రైవేటు పాఠశాలలకు దీటుగా అన్ని రకాల హంగులతో వసతులతో రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలను బలోపేతం చేసిన సందర్భంగా,ఉపాధ్యాయులకు బోధనలో కొత్త పద్ధతులను ప్రమాణాలను పెంచడానికి,మండలంలోని సెకండరీ గ్రేడ్ టీచర్లకు తెలంగాణ సమగ్ర శిక్ష,విద్యా శాఖ ఆధ్వర్యంలో ఐదు రోజుల శిక్షణా కార్యక్రమాన్ని డిజిటల్ తరగతుల రూపంలో ఏర్పాటు చేశారు.ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో వ్యక్తి మృతి





**చిన్న చింతకుంట, మేజర్ న్యూస్ :** విద్యుత్ షాక్ తో మృతి చెందిన సంఘటన మండలంలోని చిన్న వడ్డెమాన్ గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది. గ్రామస్తులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం చిన్న వడ్డేమాన్ గ్రామానికి చెందిన బోయ భీమన్న (50) వ్యవసాయ రైతు ఆదివారం మధ్యాహ్నం భీమన్న పొయ్యిల కట్టెలు తీసుకురావడానికి జడ్పీ ఉన్నత పాఠశాల సమీపంలోని మన్నెవాగు పరిసర ప్రాంతాల్లోని పొలాలలోకి వెళ్లారు.అక్కడ కట్టెలు తీస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ తీగలు భీమన్న చెయ్యికి తగలడంతో షాక్ కు గురై బోయ భీమన్న అక్కడక్కడ మృతి చెందాడు.అనంతరం చుట్టుపక్కల వారు కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. మృతదేహానికి పంచనామా నిర్వహించి, పోస్టుమార్టం నిమిత్తం మహబూబ్ నగర్ జిల్లా ఆసుపత్రికి 108 అంబులెన్సులో తరలించారు. మృతుని భార్య చిట్టెమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై రామ్ లాల్ నాయక్ తెలిపారు.మృతునికి ఇద్దరు భార్యలు, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు.

# క్రీడలు శరీర దారుఢ్యానికి దోహదం: రాజ్ కుమార్ రెడ్డి

**- విజేతకు రూ.15వేలను అందజేసిన భీష్మరాజ్ ఫౌండేషన్**



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** క్రీడలు శరీర దారుఢ్యానికి ఎంతగానో దోహదపడతాయని భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి అన్నారు. దామరగిద్ద మండలం పరిధిలోని వత్తుగుండ్ల గ్రామంలో క్రికెట్ ట్రోఫీ వత్తుగుండ్ల సీజన్-4 ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్-19 క్రికెట్ టోర్నమెంట్ లో విజేతగా నిలిచిన జట్టుకు రూ.15వేలను అందజేశారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులను చదువుతో పాటు క్రీడల్లో రాణించేలా ప్రోత్సహించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న క్రీడాకారులకు చేయూతనిచ్చేందుకు తమ ఫౌండేషన్ ఎనలేని కృషి చేస్తుందని తెలిపారు. టోర్నమెంట్ లో గెలుపొందిన విజేతలకు ట్రోఫీలను అందజేశారు. అంతకుముందు నిర్వాహకులు రాజ్ కుమార్ రెడ్డిని శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ నిర్వాహకులు వినయ్ కుమార్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, ఫౌండేషన్ సభ్యులు గడ్డం తిప్పన్న, పోలీసు పటేల్ మధుసూదన్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, హన్మంతు ముదిరాజ్, శ్రీనివాస్ రెడ్డి, శివరాజ్, మన్నె గోపాల్, నర్సింహనాయుడు, ఎం.సంతోష్, నందుకుమార్, వెంకటరావు, అశోక్, చామకూర నగేష్, వై.సంతోష్, క్రీడాకారులు, యువకులు, అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# రైతుల సమస్యలు పరిష్కరించాలి

**- కే ఎస్ జిల్లా కార్యదర్శి అనంత రెడ్డి**



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యల్ని వెంటనే పరిష్కరించాలని బి కే ఎస్ జిల్లా కార్యదర్శి అనంత రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు.ఆదివారం దామరగిద్ద మండల పరిధిలోని గత్ప గ్రామంలో భారతీయ కిసాన్ సంఘం ఆధ్వర్యంలో రైతులతో కలిసి సమావేశము నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా రైతులు సాగుకు సంసిద్ధం అవుతున్న సందర్భంగా కరెంటు సమస్య తీవ్రంగా ఉందని అన్నారు. ఇప్పటి వరకు చాలామంది రైతులకు రైతు భరోసా డబ్బులు జమగాలేదనీ, అలాగే చాలామంది రైతులకు రుణమాఫీ కాలేదనీ అన్నారు.ఈ సమస్యలపై చర్చించి తీర్మానించారు. ఈసమావేశంలో భారతీయ కిసాన్ సంఘం జిల్లా సహకార్య దర్శి ప్రభు మీస్కిన్, గత్ప గ్రామా అధ్యక్షులు నర్సప్ప, బి కే ఎస్ సభ్యులు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# యుగమానోత్సవం గోడ పత్రిక విడుదల



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** మహాత్మ శ్రీ బసవేశ్వర జయంతోత్సవాన్ని పురస్కరించుకొని మహబూ బ్ నగర్ పట్టణంలో నిర్వహి స్తున్న శ్రీ ఆది జగద్గురు పంచాచార్య యుగమా నోత్సవ కార్యక్రమం గోడ పత్రికను ఆదివారం విడుదల చేశారు. పట్టణంలోని శ్రీ శివలింగేశ్వర స్వామి దేవాలయంలో సాయంత్రం ఏర్పాటుచేసిన వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘ సమావేశానికి మహబూబ్ నగర్ జిల్లా నూతన అధ్యక్షులు ముక్తా శ్రీశైలం ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. జూన్ 16న పాలమూరు వాసవి కళ్యాణ మండపంలో నిర్వహిస్తున్న కార్యక్రమంలో ఉజ్జయిని, కాశి, శ్రీశైల క్షేత్ర ఆది జగద్గురులు హాజరవుతున్నారని తెలిపారు. నారాయణపేట జిల్లా వీరశైవ సమాజం సభ్యులు, భక్తులు పెద్ద ఎత్తున హాజరుకావాలని, గురువుల ఆశీర్వాదం పొందాలని కోరారు. అంతకుముందు గోడ పత్రికను, కరపత్రాలను విడుదల చేశారు. కార్యక్రమంలో సమాజం సభ్యులు అవుటి రవికుమార్, మల్లికార్జున్, నాగభూషణం, గందే రవికాంత్, లిఖి రఘుబాబు, అర్కచి రవికుమార్, రాజేష్ కుమార్, సురేష్, శివకుమార్, శ్రవణ్ పాల్గొన్నారు.

# కంపు కొడుతున్న పందుల గుంపు

**- పందులను గాలికి వదిలేసిన పెంపకం దారులు...**





**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** పట్టణంలోని పలు కాలనీలో పందులు గుంపులు గుంపులుగా సంచరిస్తూ ఇల్లలోకి చేరుకుంటున్నాయని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ప్రధానంగా సింగర్ బేస్ బ్రహ్మణవాడి బహార్ పేట్ పరిమళ నగర్ మొసట్ లోని కాలనీ వాసులు పందుల నుండి ఎదుర్కొంటున్న సమస్యలపై ఆవేదన వ్యక్తం చేస్తూ పందులు గుంపులు గుంపులుగా మురుగు నీటి కుంటల్లో మోరీలలో దొర్లుతూ అదే కంపుతో ఇళ్ల మధ్యల తిరుగుతున్నాయంటూ బాధను వ్యక్తం చేశారు. తక్షణమే అధికారులు పందుల పైన విచ్చలవిడిగా వదిలేసిన వాటి యజమానుల పైన తక్ష చర్యలు చేపట్టి వాటి కట్టడి చేయాలన్నారు. కాలనీలో పందుల సంచారం అధికంగా ఉంటుంది బీసీ కాలనీ అశోక్ నగర్ కాలనీలో నివాసాల మధ్య ఖాళీ స్థలాల్లో పందులు గుంపులు గుంపులుగా తిరుగుతున్నాయి. మురుగునీటి కాలువలను ఆవాసాలుగా చేసుకుని వాటిల్లో తిష్ఠ వేస్తున్నాయి. రాత్రి సమయంలో రహదారులపై పందులు సైరవిహారం చేస్తున్నాయి. పందుల నియంత్రణకు అధికారులు ఎన్ని ప్రయత్నాలు చేస్తున్నా వీటి సంచారం మాత్రం తగ్గడంలేదు పందులను కుట్టిన దోమలు, అనంతరం మనుషలను కుడితే మెదడు వాపు వ్యాధిబారిన పడే ప్రమాదం ఉందని తాత్కాలిక కాకుండా శాశ్వత పరిష్కారం చూపాలని స్థానికులు కోరుతున్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**- 26 ఏళ్ల పూర్వ విద్యార్థుల కలయిక**




**చిన్న చింతకుంట మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1999-2000 సంవత్సరం పదోతరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఆదివారం మండల కేంద్రంలోని సాందీప అప్పర్ ప్రైమరీ స్కూల్ లో నిర్వహించారు ఈ సందర్భంగా ఆనాటి విద్యాను నేర్పించిన గురువులు ప్రిన్సిపాల్ యస్ గోపాల్ రెడ్డి ఉపాధ్యాయులు దశరథం ,చిలాల్, అజియోద్దిన్, మార్కండేయ, జగదీష్,కట్ట గిరిజా శర్మ స్వరూప రాణి, వెంకటేశ్వర్,సోలామాన్ మనోహర్,లను పూర్వ విద్యార్థులు పూలమాల శాలువాతో ఘనంగా సన్మానించారు అదేవిధంగా మెమొంటోలు అందజేశారు అనంతరం వారి జ్ఞాపకాలను విద్యార్థులతో ఉపాధ్యాయులు పంచుకున్నారు విద్యార్థిని విద్యార్థులు వారు చదువుకున్న రోజుల్లో కొన్ని సంఘటనలు గుర్తు చేసుకొని పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనమును సంతోషంగా జరుపుకున్నారు.

# పేద, మధ్య తరగతి ప్రజలకు సీఎం సహాయ నిధి కొండంత అండ

- టిపీసీసీ ఉపాధ్యక్షుడు వజ్రేష్ యాదవ్
- దేవర యాంజాల్‌కు చెందిన లబ్ధిదారునికి రూ.43,000 సీఎం సహాయనిధి చెక్కు పంపిణీ

**షామిర్ పేట,మేజర్ న్యూస్ (మే,25):**
మేడ్చల్ నియోజకవర్గంలోని తూంకుంట మున్సిపల్ పరిధిలోని దేవరయాంజాల్‌కు చెందిన తలగామ రాజ్ కుమార్‌కు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన రూ.43,000 చెక్కును ఆదివారం టిపీసీసీ ఉపాధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంఛార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ లబ్ధిదారునికి అందజేశారు.
ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ, “సీఎం సహాయనిధి పేద, మధ్యతరగతి కుటుంబాలకు కొండంత అండగా నిలుస్తోంది. ప్రైవేట్ ఆసుపత్రులకు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రుల్లోనూ కార్పొరేట్ స్థాయి వైద్యం అందేలా సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో చర్యలు చేపట్టబడుతున్నాయి. మెరుగైన వైద్యం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్వీసీలు అందజేస్తోంది,” అని అన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ సభ్యుడు, తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు భీమిడి జైపాల్ రెడ్డి, శ్రీ సీతారామ స్వామి దేవస్థానం చైర్మన్ పేండం లక్ష్మీ నారాయణ, మున్సిపల్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాజబోయిన శ్రీనివాస్ యాదవ్, నాయకులు తలగామ దర్శన్, యన్‌యస్‌యుఐ నాయకులు పేండం మణితేజ పాల్గొన్నారు. లబ్ధిదారుడు తలగామ రాజ్ కుమార్, రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, టిపీసీసీ ఉపాధ్యక్షుడు వజ్రేష్ యాదవ్, జైపాల్ రెడ్డిలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.


లబ్ధిదారునికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్‌ని అందజేస్తున్న వజ్రేష్ యాదవ్..

# జిలుగ, జనుము విత్తనాల పంపిణీ ప్రారంభం

- కీసర పిఏసీఎస్ సొసైటీ ద్వారా 50 శాతం సబ్సిడీపై లభ్యం
- మండల వ్యవసాయ అధికారిణి మాధవి లత

**కీసర,మేజర్ న్యూస్ (మే 25):** కీసర మండల రైతులకు ఊరట కలిగించే విషయం. మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వద్ద ఖరీఫ్ పంటల సాగుకు ఉపయోగించే జిలుగ-35 కింటాళ్లు మరియు జనుము-40 కింటాళ్లు విత్తనాలు అందుబాటులోకి వచ్చాయని మండల వ్యవసాయ అధికారిణి వి. మాధవి లత తెలిపారు. ఈ విత్తనాలు రైతులకు 50 శాతం సబ్సిడీతో సరఫరా చేస్తున్నట్లు పేర్కొన్నారు.
**విత్తనాల ధరలు ఈ విధంగా ఉన్నాయి:**
**జిలుగ - ఒక్క బ్యాగ్ (30 కేజీలు): రూ.2137.50**
**జనుము - ఒక్క బ్యాగ్ (40 కేజీలు): రూ.2510.00**


ఏవో మాధవి లత

రైతులు తమ పొలాల విస్తీర్ణాన్ని బట్టి హెక్టారు కు ఒక్క బ్యాగ్ (2 ఎకరాల 20 గుంటలకు) చొప్పున విత్తనాలు వినియోగించవలసి ఉంటుందని చెప్పారు. విత్తనాల నిల్వ పరిపూర్ణంగా ఉందని, అవసరమైన వారు ముందుగానే సంప్రదించి పొందవచ్చని పేర్కొన్నారు. “రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, ఖరీఫ్ పంటలలో అధిక దిగుబడులు సాధించాలి” అని మండల వ్యవసాయ అధికారిణి మాధవి లత సూచించారు.

# మనోహర్‌రెడ్డి సహకారంతో ... దారుణివాగుతండాల్లో తాగునీటి సమస్య పరిష్కారం

**- తాండూరు కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షుడు లోంక నర్సిములు**

పెద్దేముల్ , మేజర్‌న్యూస్( మే 25):
పెద్దేముల్ మండల దారుణివాగుతండాల్లో గత కొంత కాలం నుండి గిరిజనులు తాగునీటి కోసం అల్లాడుతున్న విషయాన్ని తాండూరు స్థానిక ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డికి పిర్యాదు చేయడంతో వెంటనే ఎమ్మెల్యే స్పందించి బోరు మంజురు చేయడం జరిగిందని తాండూరు కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షుడు లోంక న ర్సిములు తెలియచేశారు. దీంతో అదివారం దారుణివాగుతండాల్లో ఎమ్మెల్యే సహకారంతో బోరు వేయించడం జరిగిందని గ్రామస్థులు తెలియచేశారు. మూడు ఇంచుల నీరు వచ్చిందని, ఇక నీటి సమస్య కొరత తీరుతుందని గ్రామ మాజీ సర్పంచ్ మాణ్యానాయక్ తెలియచేశారు. గతంలో తాగునీటి విషయాన్ని పలు మార్లు పాలకులకు పిర్యాదు చేసిన లాభం లేదని, ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి అడిగిన వెంటనే మంజురు చేయడం జరిగిందన్నారు. దీంతో ఎమ్మెల్యేకు తండా వాసులు కృతజ్ఞతలు తెలియచేశారు. నీటి కోరత ఉన్న విషయాన్ని చెప్పడం, ఎమ్మెల్యే స్పందించి బోరు వేయడంతో ఎమ్మెల్యేకు ఎప్పుడు రుణపడి ఉంటామని తండా వాసులుల తెలియచేశారు. వారితో పాటు మాజీ సర్పంచ్ మాణ్యానాయక్, మండల యూత్ ప్రసిడెంట్ మహేష్, జైరాంతండా గ్రామ కమిటి అధ్యక్షుడు పరుషరాం నాయక్, గ్రామస్థులు సురేష్, ధారాసింగ్, మేహన్‌సింగ్, పూర్యనాయక్, రవిందర్, మోహన్ నరేష్, శివరాజ్,గోపాల్‌తో పాటు తదితరులు పాల్గోన్నారు.

# అనారోగ్యంతో బాధపడుతున్న దాదాపూర్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకటయ్యను పరామర్శించిన మాజీ జెడ్పిటిసి నాగిరెడ్డి

**దోమ, మేజర్ న్యూస్ (మే 25)**
గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న దాదాపూర్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకటయ్య ఆరోగ్య పరిస్థితి బాగు లేకపోవడంతో విష యం తెలుసుకున్న మాజీ జెడ్పిటిసి నాగిరెడ్డి వారిని పరామర్శించారు.ఈ కార్యక్రమంలో దోమ మండల్ బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గురుచరణ్ గౌడ్,దోమ మాజీ పిఎసి ఎస్ చైర్మన్ డి.ప్రభాకర్ రెడ్డి, దోమ మండల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గోపాల్ గౌడ్, దాదాపూర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు రమేష్, ముదిరాజ్ పలువురు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




## అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందజేత..



**కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (మే 25)**
నిరుపేద కుటుంబాలకు ఆపత్కాలంలో అండగా ఉంటామని ముజాహిద్ పూర్ మాజీ సర్పంచ్ లక్ష్మి ఆనంద్ అన్నారు. నిరుపేద కుటుంబానికి చెందిన కిన్నెరి రాములమ్మ మృతి చెందడంతో బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి అంత్యక్రియల నిమిత్తం రూ.3వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఏ పదవిలో ఉన్న లేకున్నా పేద ప్రజలకు అండగా ఉంటాం అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పెంటయ్య, తదితరులు ఉన్నారు.

## మాన్ కీ బాత్ కార్యక్రమానికి వీక్షించిన బిజెపి నాయకులు


మాన్ కీ బాత్ కార్యక్రమానికి వీక్షించిన బిజెపి నాయకులు

**కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (మే 25)**
కుల్కచర్ల మండల పరిధిలోని అంతారంలో 117 బూత్ అధ్యక్షుడు మొగులయ్య నివాసంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ ప్రతి నెల చివరి ఆదివారం రోజున నిర్వహించే మాన్ కీ బాత్ కార్యక్రమాన్ని బిజెపి మండల అధ్యక్షుడు గుడల వెంకటేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో వీక్షించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు గాదె మహిపాల్ ముదిరాజ్, మండల ప్రధాన కార్యదర్శి పెరమాల వెంకటేష్, మండల ఉపాధ్యక్షుడు కొండ ఆంజనేయులు, బిజెపి నాయకులు వెంకటేష్, హన్మంతు, గోపాల్, జోగు హన్మయ్య, మహిపాల్ రెడ్డి, అశోక్, అంజిలయ్య, శ్రీకాంత్, మల్లేష్, భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ జెడ్పిటిసి నాగిరెడ్డి




**దోమ, మేజర్ న్యూస్ (మే 25)**
దోమ మండల పరిధిలోని బొంపల్లి గ్రామమాజీ ఎంపిటిసి రాములు మాతృమూర్తి లక్ష్మమ్మ (70) అనారోగ్యంతో మరణించడం జరిగింది. మరణించిన విషయం తెలుసుకొన్న దోమ మాజీ జడ్పీటీసీ నాగిరెడ్డి, పిఏసీఎస్ చేర్మెన్ దాతన్నగారి ప్రభాకర్ రెడ్డి,దోమ మాజీ సర్పంచ్ కె. రాజిరెడ్డి,బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు గోపాల్ గౌడ్ పార్థివా దేహానికి నీవాళ్ళు అర్పించి కుటుంబ సభ్యులను స్థానిక నాయకులతో కలిసి ఓదార్చారు.
ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు శశిధర్ రెడ్డి, పవన్ యాదవ్, డప్పు రమేష్,శ్రీనివాస్, షేర్ ఖాన్,అనంతయ్య,మోహిన్ పాషా, బాలరాజ్, నరేందర్, నరేష్,శ్రీనివాస్,మల్లేషం,నర్సింలు,తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాలలోని ధాన్యాన్ని తక్షణమే రైస్ మిల్లులకు తరలించాలి

- జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్

**ధారూర్,మేజర్ న్యూస్ (మే 25):**
అకాల వర్షాల పరిస్థితులలో ధాన్యాన్ని తక్షణమే రైస్ మిల్లులకు తరలించాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అన్నారు.ప్రస్తుతం జిల్లాలో నెలకొన్న అకాల వర్షాల పరిస్థితులలో కొనుగోలు కేంద్రాలలోని ధాన్యాన్ని తక్షణమే కేటాయించిన ప్రకారం రైస్ మిల్లులకు తరలించాలని జిల్లాఅదనపు కలెక్టర్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని ఘట్టే పల్లి గ్రామం లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో నిబంధనల ప్రకారం రైతుల వద్ద నుండి నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ నేపథ్యంలో నెలకొన్న అకాల వర్షాల పరిస్థితుల కారణంగా కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే కేటాయించిన ప్రకారం రైస్ మిల్లులకు తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేటాయించిన ప్రకారం రైస్ మిల్లులకు తరలించడం జరుగుతుందని తెలిపారు. కొనుగోలు కేంద్రాల నిర్వహకులు వారికి కేటాయించిన లక్ష్యాలను త్వరగా పూర్తి చేసే విధంగా సమన్వయంతో పని చేయాలని సూచించారు.వీరితోపాటు సంబంధిత అధికారులు, కొనుగోలు కేంద్రం నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీశైలం రహదారిపై జింక మృతి



కందుకూరు, మేజర్న్యూస్ ( మే 25): శ్రీశైలం జాతీయ రహదారి 765 పై ప్రమాదంలో జింక చనిపోయినట్లు పశువైద్యాధికారి షాహిన్ షేక్ తెలిపారు. రాచులూరు గేట్ పెద్దమ్మ గుడి సమీపంలో జింక చనిపోయినట్లు గ్మమడవెల్లి పారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ విజయ భాస్కర్రెడ్డికి సమాచారం అందించగా పశువైద్య ఆసుపత్రికి తీసుకెళ్ళి పోస్టుమార్టం చేసినట్లు ఆయన పేర్కొన్నారు. శ్రీశైలం

# అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ పట్టివేత

**ఎస్ఐ రమేష్ కుమార్**





**కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (మే 25)**
నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా తరలిస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్ ను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రమేష్ కుమార్ తెలిపారు. వివరాలు ప్రకారం... నమ్మదగిన వ్యక్తి సమాచారం మేరకు కుల్కచర్ల మండల పరిధిలోని బొంరెడ్డిపల్లి గ్రామానికి చెందిన ప్రభాకర్ రెడ్డి, దండు రామకృష్ణ ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ ను పట్టుకొని పోలీస్ లు అనుమతి పత్రాలు అడగగా డ్రైవర్ లు లేవని చెప్పడంతో ట్రాక్టర్ లను పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చి కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ... ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే ఎంతటి వారినైనా కఠినంగా శిక్షిస్తామని హెచ్చరించారు.

# ఇందిరమ్మ రాజ్యంలో తీరిన సొంత ఇంటి కల

- టియుఎఫ్ఐడిసి కార్పొరేషన్ చైర్మన్ చల్లా నరసింహారెడ్డి

**బాలాపూర్ మేజర్ న్యూస్(మే 25):**
ఇందిరమ్మ రాజ్యంలో సొంత ఇంటి కల నెరవేరిందని, అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని టియుఎఫ్ఐడిసి కార్పొరేషన్ చైర్మన్ చల్లా నర్సింహారెడ్డి అన్నారు. ఆదివారం నాడు మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అంబేద్కర్ నగర్లో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు పట్టాల పంపిణీ చేసిన అనంతరం ఆయన మాట్లాడారు... నిరుపేదలందరికీ ఇండ్లు మంజూరు, చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని అర్హులైన వారు ముందుకు వస్తే ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడానికి తాము ఎల్లప్పుడూ సిద్ధమని అన్నారు. తదుపరి అంబేద్కర్ నగర్లో ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో మీర్ పేట్ మున్సిపల్ కమిషనర్ జ్ఞానేశ్వర్, మీర్ పేట్ కార్పొరేటర్ మాజీ ఫ్లోర్ లీడర్ చల్లా బాల్రెడ్డి, కార్పొరేటర్ బాలామణి, రామచందర్, మాజీ ఎంపీటీసీ సిద్దాల దశరథ, మాజీ సర్పంచ్ పాండుగౌడ్, కుమార్ కాంటెస్టెడ్ కార్పొరేటర్లు సొంటి వెంకటేష్ పరుశురాం, శేఖర్ రెడ్డి, సురేందర్ రెడ్డి, సోషల్ మీడియా డిపార్ట్మెంట్ అయిత రాజు భాస్కర్, సిద్దేశ్వర చారి, మీర్ పేట్ కార్పొరేషన్ ఎస్సీ డిపార్ట్మెంట్ శ్రీనివాస్, యాదయ్య, ఓం ప్రకాష్, కోటేశ్వరరావు, ప్రజా ప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.



ఇందిరమ్మ సొంత ఇంటి కల నెరవేరింది.




# తెగిన విద్యుత్ తీగ దాడిలో – గృహిణి మృతి

- నాగారం బొడ్డురాయి వద్ద శనివారం రాత్రి విషాద ఘటన - విద్యుత్ శాఖ నిర్లక్ష్యంపై ప్రజల్లో ఆగ్రహం

**కీసర,మేజర్ న్యూస్ (మే,25):**
నాగారం బొడ్డురాయి సమీపంలో శనివారం రాత్రి జరిగిన విషాద ఘటన ఒక యువ గృహిణిని బలితీసుకుంది. బైక్పై ప్రయాణిస్తున్న కుటుంబంపై విద్యుత్ తీగ ఒక్కసారిగా తెగిపడి పడటంతో భార్య తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ మరణించింది. భర్త, చిన్న కుమారుడు విద్యుదాఘాతానికి గురై ప్రాణాలతో బయటపడ్డారు. ఈ ఘటన స్థానికంగా విషాదాన్ని నింపింది.

**వివరాలు ఇలా ఉన్నాయి:**
కీసర పోలీస్ స్టేషన్ పరిధిలోని నాగారం మున్సిపల్ కేంద్రంలో బాబూరెడ్డినగర్కు చెందిన ఆది సురేశ్ కుమార్ (36) తన భార్య మౌళిక (30), కుమారుడు శ్రీమంష కుమార్ (3)తో కలిసి శనివారం సాయంత్రం ద్విచక్ర వాహనంపై నాగారం ఫై షోరూమ్ కు వెళ్తుండగా, సుమారు 7.30 గంటల సమయంలో బొడ్డురాయి వద్ద వీరాంజనేయస్వామి ఆలయం సమీపంలో ఒక్కసారిగా ఈదురు గాలులతో విద్యుత్ తీగ తెగిపడి బైక్పై వెనుక కూర్చున్న మౌళికపై పడింది.
ఆవేధనకు గురైన మౌళిక బైక్పై నుంచి కింద కాలు పెట్టడంతో, ఆమెతో పాటు భర్త, కుమారుడు విద్యుదాఘాతానికి గురయ్యారు. అపస్మారక స్థితిలో ఉన్న వారిని స్థానికులు విజయ ఆసుపత్రికి తరలించగా, మౌలికను మెరుగైన చికిత్స నిమిత్తం అపోలో హాస్పిటల్, సికింద్రాబాద్ కు తరలించారు. అయితే చికిత్స ఫలించక మే 25 తెల్లవారుజామున 1.40 గంటలకు ఆమె మృతిచెందింది.
ఈ ఘటనపై బాధితుడు సురేశ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారని,కీసర పీఎస్ ఇన్స్పెక్టర్ కస్పరాజు శ్రీనివాస్ పేర్కొన్నారు.
ఈ సంఘటన విషయంలో స్థానికులు బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం వెంటనే ఆర్థికంగా ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.



**జల్ పల్లి, మేజర్ న్యూస్ (మే 25):**
రంగారెడ్డి జిల్లా బిజెపి మాజీ అధ్యక్షులు బొక్క నరసింహారెడ్డి దంపతుల పెళ్లిరోజు సందర్భంగా జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీ బిజెపి కార్యకర్త షేర్ సింగ్ యోగి ఆయన నివాసంలో కలిసి పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం దేశ ప్రధాని నరేంద్ర మోధీ మన్ కీ బాత్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయనతోపాటు అనిల్ కుమార్, రాజు, రాము అవతార్, సునీల్ తదితరులు ఉన్నారు.